క్లుప్తంగా

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



గుమ్మడవెల్లిలో త్రైత సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తున్న సేవా సమితి సభ్యులు

మద్దిరాల : మండల పరిధిలోని గుమ్మడవెల్లిలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం త్రైత సిద్ధాంత భగద్గీతతో పాటు సాంద్ర సింధు వేదం సారాంశ గ్రంథాలను ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గుండెపూడి కమిటీ అధ్యక్షుడు కుమార్, ఈశ్వర్, ఉమేష్, అంజి, శివ, స్వాతి, ఉష, రోహిత, అనిత,సుజాత, శివప్రసాద్,మమత,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా అనుదీప్



నాగారం : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక విభాగం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎర్ర అనుదీప్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ కళాబృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక విభాగం మండల అధ్యక్షులు సంపత్, వేముల శేఖర్ పాల్గొన్నారు.

ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రాజు



రాజును సన్మానిస్తున్న చెవిటి వెంకన్న

తిరుమలగిరి : కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడిగా భోక్యానాయక్ తండాకు చెందిన గుగులోతు రాజు నాయక్‌ను ఆదివారం నియమించారు. ఈ సందర్భంగా రాజును కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాబునాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్, ప్రేమ్‌ప్రసాద్, సుధాకర్, రామోజీ, లింగయ్య, వెంకన్న, విజయ్, భోజ్యా, టీక్యా తదితరులు పాల్గొన్నారు.

బహుజన వాదానిదే గెలుపు



బీఎస్పీలో చేరుతున్న నాయకులు

భానుపురి : సూర్యాపేట నియోజకవర్గంలో బహుజన వాదానిదే గెలుపు అని బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, 38వ వార్డు కౌన్సిలర్ గండూరి రాధిక రమేష్‌లతోపాటు వ్యాపారవేత్త బొమ్మగాని సైదులు గౌడ్, చివ్వెంల మండలం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నెమ్మాది మల్సూర్, బీజేపీ ఉపాధ్యక్షుడు కోదాటి విజయకుమార్, రాయినిగూడెం మాజీ సర్పంచ్ ముత్యాల సైదులు, చివ్వెంల మాజీ ఎంపీపీ కుమారుడు ఇట్టిమల్ల స్టాలిన్, చింతల సురేష్, బిల్డర్ శ్రీనివాస్ రెడ్డి, యువజన సంఘం నాయకులు గంపల రవిచంద్ర, ఇట్టిమల్ల విక్రం, హేమంత్ తదితరులు వివిధ పార్టీలకు రాజీనామా చేసి ఆదివారం జిల్లా కేంద్రంలో బీఎస్పీలో చేరారు. అలాగే టైలర్ అసోసియేషన్ సమావేశంలో ఆయా సంఘాలు జానయ్యకు మద్దతు ప్రకటించాయి.

బహుజనులంతా ఏకం కావాలి

పెన్‌పహాడ్ : బహుజనులంతా ఏకమై తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని సూర్యాపేట నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు మాచారం, దూపహాడ్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల కేందలో బీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గండూరి కృపాకర్, రమేష్, ఆవుల అంజయ్య, బీంపంగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

11న విశ్వరూప మహాసభ

నడిగూడెం : హైదరాబాద్‌లో ఈ నెల 11న నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ కోదాడ నియోజకవర్గం ఇన్‌చార్జ్ వేపూరి రాజు, ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం రత్నవరంలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మొలుగూరి సైదులు, మొలుగూరి నర్సింహారావు, దాట్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కోనేరుకు పూర్వవైభవం

● ఆత్మకూరులో కొనసాగుతున్న పనులు





పనుల తర్వాత నూతన శోభను సంతరించుకున్న ఆత్మకూరులోని చెన్నకేశవస్వామి ఆలయ కోనేరు

ఆత్మకూర్(ఎస్) : కాకతీయుల కాలం నాటి కోనేరుకు మహర్దశ పట్టింది. ఎవరి ఆదరణ లేక మురుగు కూపంగా ఉన్న ఈ కోనేరుకు ప్రస్తుతం సాగుతున్న మరమ్మతు పనుల కారణంగా నూతన కళవచ్చింది.

'సాక్షి' కథనాలతో..

ఆత్మకూరు మండల కేంద్రంలో చెన్నకేశవస్వామి ఆలయం వద్ద కాకతీయుల కాలం నాటి కోనేరు ఉంది. ఈ కోనేరు దశాబ్దాలుగా ఆనవాళ్లు లేకుండా చెత్తాచెదారంతో నిండిపోయింది. ఈ విషయమై పలుమార్లు సాక్షి దినపత్రికలో కథనాలు ప్రచురితం కావడంతో పాటు మండల కేంద్రంలో పర్యటించిన మంత్రి ఈ కోనేరును పరిశీలించారు. ఆలయం, కోనేరు చరిత్రను తెలుసుకుని పురావస్తుశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. తదనంతరం జిల్లా ఉన్నతాధికారులు, న్యాయమూర్తి కూడా సందర్శించడంతో ఈ కోనేరుకు మహర్దశ పట్టింది. వివిధ విభాగాల నుంచి రూ.15 లక్షల నిధులు విడుదలవగా ప్రస్తుతం పూడిక తీయించారు.

పురావస్తు అధికారులతో వచ్చి..!

కోనేరుకు పూడికతీయించిన తర్వాత కూడా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి రాష్ట్ర పురావస్తుశాఖ అధికారులతో కలిసి మరోమారు కోనేరును పరిశీలించారు. పురావస్తు శాఖ అధికారులు కోనేరు ప్రాముఖ్యతను వివరించారు. కోనేరుకు కేవలం పూడికతీసి వదిలేయకుండా రక్షణ గోడలు నిర్మించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఓ వైపు పెద్ద ఎత్తున రక్షణ గోడ, మూడువైపులా రహదారులు ఉండడంతో కోనేరు కనిపించేలా చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్నారు. పనులు చివరి దశకు రాగా.. ఒకవైపు చెట్లతో గ్రీనరీ ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం కోనేరు పరిశుభ్రమైన నీటితో ఆహ్లాదకరంగా కనిపిస్తోంది.

నూతన కళ సంతరించుకుంది

ఆత్మకూరులోని చెన్నకేశవస్వామి ఆలయం, కోనేరుకు ఎంతో చరిత్ర ఉంది. దశాబ్దాలుగా ఎవరూ ఈ కోనేరును పట్టించుకోలేదు. చెత్తాచెదారం చేరి నిరాదరణకు గురైంది. ప్రస్తుతం కొనసాగుతున్న పనులతో కోనేరు నూతన కళను సంతరించుకుంటుంది.

– రంగారెడ్డి, ఆత్మకూరు

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



మద్దిరాలలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

మద్దిరాల : ఎన్నికల దృష్ట్యా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని తుంగతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బ్రహ్మమురారి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల, నూతనకల్లు, తుంగతుర్తి ఎస్ఐలు రవీందర్, నరేష్, ప్రవీణ్, సీఆర్పీఎఫ్ సిబ్బంది,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బేస్‌బాల్ క్రీడలో రాణించాలి

కోదాడఅర్బన్ : బేస్ బాల్ క్రీడలో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ కోరారు. ఆదివారం కోదాడలోని సీసీరెడ్డి ఉన్నత పాఠశాలలో బేస్‌బాల్ జిల్లా మెన్, ఉమెన్ జట్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బేస్‌బాల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఉస్మాన్‌లు మాట్లాడారు. ఎంపికైన జట్లు ఈ నెల 10 నుంచి 12 వరకు నిర్మల్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సిద్దిఖ్, చందా శ్రీనివాసరావు, పిన్ని మధు, జానిమియా, సురేష్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన షిర్డీ సాయి ఆలయ వార్షికోత్సవం

నడిగూడెం : నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం 22వ వార్షికోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా చివరి రోజు అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పలువురు ప్రముఖులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి ట్రస్ట్ సభ్యులు మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య, బుస్సా మహేష్, సూర్యప్రకాశరావు, కృష్ణయ్య, శ్రీనివాస్, ఉపేందర్, సత్యనారాయణ, రాము తదతరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే ప్రగతిబాట



సూర్యాపేట రూరల్ : పిల్లలమర్రిలో ప్రచారం చేస్తున్న మంత్రి సతీమణి సునీత



తుంగతుర్తిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట రూరల్ : బీఆర్ఎస్ హయాంలోనే సూర్యాపేటలో అభివృద్ధి జరిగిందని మంత్రి జగదీష్ రెడ్డి సతీమణి గుంటకండ్ల సునీత అన్నారు. ఆదివారం సూర్యాపేటలోని 10, 12వ వార్డుల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అభివద్ధి, సంక్షేమ పథకాలతోపాటు చేపట్టబోయే పనులను వివరించారు. కారు గుర్తుకు ఓటేసి జగదీష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అంతకుముందు పిల్లలమర్రి శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

తుంగతుర్తి : మండల కేంద్రంలో తుంగతుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. బీఆర్ఎస్ అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అన్నివర్గాల ప్రజలకు చేరాయన్నారు. అనంతరం బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపగాని శ్రీనివాస్, గునిగంటి సంతోష్, నాగమల్లు, వీరయ్య, నాగరాజు, అనిల్, రమేష్, రవి, భిక్షం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గమంతా దళితబంధు వర్తింపజేస్తాం

● ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



అర్వపల్లి : సీతారాంపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్



బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే

అర్వపల్లి : బీఆర్ఎస్‌ను ఈ ఎన్నికల్లో మూడోసారి గెలిపిస్తే సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం నియోజకవర్గమంతటా దళితబంధు పథకాన్ని వర్తింపజేస్తామని తుంగతుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బొల్లంపల్లి, కుంచమర్తి, సీతారాంపురం, చాకలిగూడెం, కొత్తగూడెం, రామన్నగూడెం, వేల్పుచెర్ల, అడివెంల, ఉయ్యాలవాడ గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. తనను హ్యాట్రిక్ విజయంతో గెలిపిస్తే బీసీబంధు, గృహలక్ష్మి, ఇతర పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, పి.ఎర్రనర్సయ్య, బొడ్డు రామలింగయ్యయాదవ్, సర్పంచ్‌లు బి.సుసీతారామలింగయ్య, సుజాతయాదగిరి, కె.కరుణాకర్, పద్మ, వి. ఉపేంద్రలింగరాజు, బుచ్చయ్య, ఎంపీటీసీ గీతాసురేష్, బందెల అర్వపల్లి, గోసుల విజయ్, మార్కెట్ డైరెక్టర్ అనిరెడ్డి శేఖర్‌రెడ్డి, బందెల శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని పర్సాయపల్లి, కొత్తగూడెం గ్రామాలకు చెందిన పలువురు నాయకులు ఆదివారం ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో కుంభం రాములుగౌడ్, ఆకుల అంజయ్య, శీలం పద్మ, ఎం.మనోహర్, కుంభం గణేష్, ఆకుల ప్రశాంత్, అంజయ్య, కోటి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, కొప్పుల భరత్ రెడ్డి, పందిరి యుగందర్, మిర్యాల వెంకన్న, రాచకొండ సురేష్, తొట్టి లింగయ్య, రవీందర్, వాక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీజేపీకి పెరుగుతున్న ఆదరణ



దురాజ్‌పల్లి : బీజేపీలోకి ఆహ్వానిస్తున్న సంకినేని



చివ్వెంల : బి.చందుపట్లలో మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

దురాజ్‌పల్లి : బీసీ ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రకటన తరువాత బీజేపీకి ఆదరణ పెరుగుతోందని బీజేపీ సూర్యాపేట నియోజకవర్గ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని కుడకుడ, మంగళితండా, పులితండా, జెండా బోసింగ్ తండా, ఇతర గ్రామాలకు చెందిన సుమారు 300 కుటుంబాలు బీజేపీలో చేరాయి. ఈ సందర్భంగా వారిని సంకినేని వెంకటేశ్వర్‌రావు పార్టీలోకి ఆహ్వానించారు. అవినీతి రహిత పాలన రావాలంటే బీజేపీ గెలవాలన్నారు. బీజేపీలో చేరిన వారిలో కోసనోజు పూర్ణాచారి, కంచర్ల ఆచారి, శ్రీనివాసచారి, గన్నోజు సతీష్, నాగు, మోహన్, నవీన్, రవీందర్, సుధాకర్, చరణ్, అనిల్, రవీందర్‌రెడ్డి, మల్సూర్, నాయకులు, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఓట్లడిగే హక్కులేదు

చివ్వెంల : బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ప్రజలను ఓట్లడిగే హక్కు లేదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బి.చందుపట్ల, జయరాంగుడితండా, పాండ్యానాయక్ తండా, భీమ్లాతండా, మొగ్గయ్యగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజా సంగ్రామ యాత్రలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాలు ఉంటాయనుకున్న ప్రజానికాన్ని సీఎం కేసీఆర్ మోసం చేశారన్నారు. యువత పరీక్షలు రాయకుండనే పరీక్ష పత్రాలు అమ్ముకున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు కేవలం బీఆర్ఎస్ నాయకులకు మాత్రమే అందుతున్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ దుకాణం మూసే సమయం దగ్గరపడిందని తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పేర్వాల లక్ష్మణ్‌రావు, ధరావత్ శ్రీనివాస్ నాయక్, రామకృష్ణ, జంపాల వెంకన్న, బిట్టు నాగరాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనా గెలిపిస్తాం



మాట్లాడుతున్న దరూరి యోగానందచారి

అర్వపల్లి : తుంగతుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ ఎవరికిచ్చినా అంతా ఐకమత్యంతో పనిచేసి గెలిపిస్తామని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి అన్నారు. అర్వపల్లిలో ఆదివారం జరిగిన మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ వైఫల్యాలను ఇంటింటికీ తిరిగి వివరిస్తూ.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు తెలియజేస్తామని చెప్పారు. ఈసారి తుంగతుర్తి నుంచి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు పార్టీ శ్రేణులు కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్, దాసరి సోమయ్య, దండ వీరారెడ్డి, సర్పంచ్ బాబు, బద్దం యాదగిరి, గుడిపల్లి సోమిరెడ్డి, ఎల్లం కొమిరెల్లి, కుంభం మధు, దిర్శనపు యాదయ్య, అమీనోద్దిన్, నల్లగుంట్ల శ్రీనివాస్, ఉప్పలయ్య, కృష్ణమూర్తి, నర్సింగ వెంకటేశ్వర్లు, సతీష్‌రెడ్డి, రమావత్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో విద్యుదాఘాతంతో ఎద్దు మృతిచెందింది. గ్రామంలోని నల్లబెట్టి గంగరాజు అనే రైతుకు చెందిన రెండు ఎద్దులు ఆదివారం పొలం వద్ద మేత మేస్తూ పొట్లాడుకున్నాయి. ఈ క్రమంలో ఓ ఎద్దు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఎద్దు రూ. 50 వేల విలువ ఉంటుందని రైతు గంగరాజు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



కోదూరులోని కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఏఈఓ సత్యం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కోదూరులో ఎన్‌డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం తిమ్మాపురం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యంలో 17 శాతం లోపు తేమ ఉండేలా చూడాలని సూచించారు. ధాన్యాన్ని ఆరబెట్టి శుభ్రం చేసి కేంద్రాలకు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీసీఎంఎస్ కేంద్రం నిర్వాహకుడు దేశగాని లింగస్వామి, రైతులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం



అర్వపల్లి : ఆర్థికసాయం అందజేస్తున్న గ్రామస్తులు



మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న బాల్య స్నేహితులు

అర్వపల్లి : మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన మర్రి వీరస్వామి ఇటీవల మృతి చెందారు. దీంతో రామన్నగూడెం గ్రామ సేవాసంఘం ఆధ్వర్యంలో ఆదివారం మృతుడి కుటుంబీకులకు రూ.లక్ష ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాసంఘం సభ్యులు మేడిపల్లి వేణు, తన్నీరు అశోక్‌కుమార్, బంటు నరేష్, జూలూరి నరేష్, బంటు సురేష్, జడ లింగరాజు, సోము సురేష్, పూల అశోక్, వజ్జె జనార్దన్ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి సాయం..

నూతనకల్ : తమ స్నేహితుడు ఇటీవల మృతి చెందగా బాల్య స్నేహితులు మృతుడి కుటుంబానికి అండగా నిలిచి ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన జూలూరి సతీష్ 2000–2001 విద్యా సంవత్సరంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యనభ్యసించాడు. అతడు గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. తోటి స్నేహితుడు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బాల్య మిత్రులు మృతుడి కుటుంబానికి రూ. 40,500లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైరెడ్డి సాగర్‌రెడ్డి, శ్రీధర్, వెంకట్‌రెడ్డి, దయాకర్, వెంకన్న, ఆగమల్లు, దయాకర్, చిరంజీవి, సంతోష్, బ్రహ్మచారి పాల్గొన్నారు.

రాఘవరెడ్డి ఆశయసాధనకు కృషిచేయాలి

అర్వపల్లి : పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన రాఘవరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఎం మండల మాజీ కార్యదర్శి ఎల్లంల అవిలయ్య కోరారు. ఆదివారం తిమ్మాపురంలో తెలంగాణ సాయుధపోరాట యోధుడు, మాజీ సర్పంచ్, సీపీఎం సీనియర్ నాయకుడు ఇందుర్తి రాఘవరెడ్డి 19వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి మనువడు గంట శరత్ చంద్రారెడ్డి, కుటుంబ సభ్యులు మణెమ్మ, రజిత, గ్రామ కార్యదర్శి మద్ది రాజయ్య, మేడబోయిన అంజయ్య, బొల్లం జానయ్య, నున్న లింగయ్య, బొల్లం వెంకన్న, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గోపాలకృష్ణారెడ్డికి నివాళి

కోదాడరూరల్ : కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇర్ల గోపాలకృష్ణారెడ్డి ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. నివాళులర్పించిన వారిలో నాగిరెడ్డి, నరోత్తమ్మరెడ్డి, ఇర్ల వెంకటనర్సిరెడ్డి, ఓ.శ్రీనివాసరెడ్డి, సిద్దు, ఎండి.రఫీ, కాలతిరిపి గాంధీ తదితరులు ఉన్నారు.

బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ సీఎం



తిరుమలగిరి : నందాపురంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య

తిరుమలగిరి : అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే బీసీలనే ముఖ్యమంత్రి పదవి వరిస్తుందని భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. ఆదివారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని నందాపురంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగులకు ప్రతినెలా 1న జీత భత్యాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు హన్మంతు, వై.ధీన్‌దయాళ్, ఎం.యాదగిరి, సుభాష్‌రెడ్డి, జ్యోతి, సోమయ్య, వెంకన్న పాల్గొన్నారు.

మద్దిరాల : కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. ఆదివారం పోలుమల్ల, చందుపట్ల, ముకుందాపురం, చిన్ననెమిల, మామిండ్ల మడవ, జి.కొత్తపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి రూ.6వేలు ఇస్తుందని తెలిపారు. వైద్య ఖర్చులకు ప్రతి కుటుంబానికి రూ.5లక్షలను కేటాయించిందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో వైకుంఠధామం, రైతు వేదికలు, సెగ్రిగేషన్ షెడ్లు, వన నర్సరీలు, మొదలగు వాటిని ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం తామే చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కాప రవికుమార్, పార్టీ మండల అధ్యక్షుడు భూతం సాగర్, బీసు పెద్ద వీరన్న, బొమ్మెర వెంకన్న, చామకూరి లింగయ్య, విక్రమాచారి, శేఖర్, యాటకారి మహేష్, బెజ్జంకి సోమిరెడ్డి, యాకయ్య, లింగయ్య, సతీష్ పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్' తరలిన నాయకులు



జెండా ఊపుతున్న రవి మాదిగ

భానుపురి : హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌లో జరిగే చలో మాదిగ హలో హైదరాబాద్ కార్యక్రమానికి జిల్లా కేంద్రం నుంచి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ జెండా ఊపి వాహనాల శ్రేణిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా మాదిగలు పోరాటానికి సిద్ధం కాకపోతే తమ జాతికి రాజ్యాంగ ఫలాలు అందవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కునుకు జానయ్య, పల్లెటి లక్ష్మణ్, బొజ్జ పరశురాం, హుజూర్‌నగర్ ఇన్‌చార్జ్ కడప పెంటయ్య, యంపంగు గురుస్వామి, కుక్కల సుధాకర్, సాయి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మున్నూరుకాపు సంఘం మద్దతు

కోదాడఅర్బన్ : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు మున్నూరు కాపు సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవుల రామారావు ఇంట్లో సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ మున్నూరు కాపు సంఘం ఎన్నికల సమన్వయ కమిటీని ఎన్నుకున్నారు. సమ్మేళనంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడారు. అనంతరం సంఘం నాయకులు ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాలేటి రామారావు, చందు నాగేశ్వరరావు, కోలా ఉపేందర్, కల్లూరి పద్మజ, చంద్రమౌళి, తుపాకుల భాస్కర్, సైదయ్య పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యుత్ వర్కర్స్ మద్దతు మల్లయ్యకే..

కోదాడలో బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యకు తమ మద్దతు ఇస్తున్నట్లు కోదాడ నియోజకవర్గ ప్రైవేట్ విద్యుత్ వర్కర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. ఆదివారం సంఘం కార్యాలయంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బొల్లం పాల్గొని ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

యాదవనగర్ కాలనీలో కంపచెట్ల తొలగింపు

సూర్యాపేట : సూర్యాపేట మండలం పిల్లలమర్రి 10వ వార్డు యాదవనగర్ కాలనీలో కంపచెట్లతో మూసుకుపోయిన రహదారి సమస్య మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి సునీత చొరవతో పరిష్కారం అయ్యింది. మంత్రి సతీమణి ఆదివారం యాదవనగర్ కాలనీలో ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. అక్కడ రహదారులు కంపచెట్లతో నిండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు ఆమె దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి జేసీబీతో తొలగింపజేశారు. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.



కంపచెట్లు తొలగించక ముందు



కంపచెట్లు తొలగించాక

తాటిచెట్టు పైనుంచి పడి వృద్ధుడికి గాయాలు

మోతె : తాటిచెట్టు పైనుంచి పడి ఓ వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మోతె మండల పరిధిలోని రాఘవాపురంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బత్తిని కృష్ణయ్య(60) ఆదివారం ఉదయం స్థానికంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా మోకు జారడంతో కిందపడి పోయాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కృష్ణయ్యను స్థానికులు గమనించి సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ పంచాయతీ శివారులోని ఇందిర అనాథాశ్రమంలో 22మంది వృద్ధులకు ఆదివారం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొప్పుల నరసింహారెడ్డి తన భార్య కొప్పుల లక్ష్మమ్మ జ్ఞాపకార్థం దుప్పట్లు, 25కేజీల బియ్యాన్ని అందజేశారు.